# మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, నవంబర్ 25, 2023 పేజీలు :




మాయ మాటలతో

## ప్రజలను మభ్య పెడుతున్న సిఎం

**- నాయిని రాజేందర్ రెడ్డి**





**హన్మకొండ, నవంబర్ 24, మనం న్యూస్ :** హన్మకొండ 8 వ డివిజన్ లో సాబీర్ హెూటల్, కుమారపల్లి మార్కెట్, కుమార్ పల్లి పాలజెండా, కాంగ్రెస్ భవన్ ఎదురు గల్లి, బొమ్మల యాప చెట్టు ఏరియా, టైలర్ స్ట్రీట్, పాలజెండా, గుడిబండల్ చౌరస్తా, గుడి బండల్ గుడి రోడ్ మీదుగా సాగి ఏనుగుల గడ్డ (బూడిది గడ్డ) వద్ద ప్రజాదీవన యాత్ర కొనసాగడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎలాంటి నిధులు రావటం లేదు. ఎంతో కొంత వచ్చిన కూడా అవి సొంత ప్రయోజనాల కోసం సమకూర్చుకోవడానికే ఉయోగించుకుంటున్నారు. ప్రజలు ఎప్పుడూ నిర్బంధం భయభ్రాంతులతో బ్రతకవలసిన దుస్థితిఏర్పడింది. సిఎం. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మాయ మాటలతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఈ నియోజకవర్గం రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల కంటే ఎంతో వెనుకబడి పోయింది. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ స్థానంలో ఉండవలసిన హనుమకొండ, వరంగల్, కాజీపేట్ సిటీ ఎంతో వెనుకబడిపోయింది. ప్రజలకు, ప్రజల ఆస్తులకు, ఇండ్ల స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఉమ్మడి రాష్ట్రంలో సాధించిన ప్రగతి స్వరాష్ట్రంలో ఆగిపోయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలన అమలు చేస్తున్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీఅంబర్స్మెంట్ ఇవ్వలేదు నిరుద్యోగ యువకులకు కార్పొరేషన్ రుణాలు బందు చేసింద్రు, హనుమకొండ నియోజకవర్గాన్ని పూర్తిగా-మిగతా 2లో

తెలంగాణలో

## ఆరు గ్యారెంటీ స్కీమ్‌లు అమలు చేస్తాం

**-తొర్రూరు విజయభేరి సభలో ఏఐసీసీ నేత ప్రియాంక గాంధీ**



**పాలకుర్తి/తొర్రూరు, నవంబర్ 24, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి గడువు ముగిసిందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలకుర్తి విజయభేరి సభకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, నయా ఇందిరా గాంధీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ లు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ బిజెపి రెండు కుమ్మక్కు అయ్యారని విమర్శించారు. బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు పేదల కోసం చేసింది ఏమీ లేదని, 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అహంకారంతో విర్రవిగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో రోజురోజుకు మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పు చేసిన పిల్లలను తల్లిదండ్రులు బుద్ధి చెప్పినట్లుగానే ప్రజల ఆకాంక్షను మర్చిపోయిన ప్రభుత్వాలకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం త్యాగ్యాలు బలిదానాలతో ఏర్పడిందని రాష్ట్రం పురోగతి సాధించాలంటే తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అని అన్నారు. నిరుద్యోగంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే పేపర్లు లీకులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగులు రాక అనేకమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, ఇటీవల ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ఆమె పరీక్ష రాయలేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో రెండు లక్షల పైగా ఉద్యోగాలు కల్పించామని, తెలంగాణలోని కాంగ్రెస్ కు విజన్ ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీం లను-మిగతా 6లో

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు

- దేశం కాంగ్రెస్ వైపు చూస్తుంది
- కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- ప్రచార సభలో కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్



**ధర్మసాగర్, నవంబర్ 24, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట తప్పక నెరవేరుస్తుందని, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను-మిగతా 2లో



ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని

## ముఖ్యమంత్రి మనకు అవసరమా ?

- సెక్రటేరియట్ కు రాణి ఫామౌజ్ లో వుండే తెలంగాణ ముఖ్యమంత్రి మనకు అవసరమా ?
- ఫాం హౌస్‌లోనే అక్కడే వుంచుదాం
- డిసెంబర్ 3 వ తేదిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయం



**హనుమకొండ, నవంబర్ 24, మనం న్యూస్ :** ప్రజాదీవన యాత్ర హన్మకొండ 29 వ డివిజన్ లో రామన్నపేటలో మహమ్మద్ ముదస్సిర్ ఖయ్యూం ఇంటి నుండి ప్రారంభమై కీస్ హై స్కూల్, అసదుద్దీన్ స్ట్రీట్, కృష్ణమూర్తి కిరాణం, ఓఎస్ నగర్, జెండా, యాసీన్ సాహబ్ స్ట్రీట్, -మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు



**మొదటి పేజీ తరువాయి...**అమలు చేస్తుందని కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో కర్ణాటక కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి, మాట్లాడుతూ ఆరు నెలల క్రితం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 5 గ్యారెంటీ హామీలను కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మొదటి క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. దేశం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తుందన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. సింగపురం ఇందిరను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామ గ్రామాన ఇప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప , బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిన డబుల్ బెడ్ రూములు ఒక్కటి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆమె అన్నారు. ఈ నెల లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని సింగపూరం ఇందిర ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, గంగారపు అమృత రావు, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ రెడ్డి, నాయకులు, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మహమ్మద్ పాషా, కోఆపరేటివ్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు జాలిగపు లక్ష్మి దుర్గయ్య, మండల మహిళా అధ్యక్షురాలు యామిని, వివిధ గ్రామాల శాఖల అధ్యక్షులు, యువజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాయ మాటలతో

# ప్రజలను మభ్య పెడుతున్న సిఎం





**మొదటి పేజీ తరువాయి....**నిర్లక్ష్యం చేసి రాష్ట్రంలోనే 28 వ స్థానానికి నెట్టివేసినారు. రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య, వైద్య సంస్థలను నిర్లక్ష్యం చేసి ప్రజలకు అక్కరకు రాకుండా వాటి పట్ల విశ్వాసము లేకుండా చేసింది. హనుమకొండ డ్రైనేజీ కాలువలు రోడ్లమీద పారుతున్నవి. కాకతీయ యూనివర్సిటీని భ్రష్టు పట్టించారు. నగరంలోని ముఖ్యమైన ప్రభుత్వ ఖాళీ స్థలాలను ఆక్రమించుకుంటున్నారు. హనుమకొండ సిటీని డల్లాస్ చేస్తానని ఖల్లస్ చేసి పట్టణాన్ని సిరిసిల్ల, సిద్దిపేట కంటే వెనుకబడేసినారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ ట్రై సిటీని కక్షతో నిర్లక్ష్యం చేసినారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుంది. పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు టి. మనోహర్, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, ఎస్‌జెపి ఫౌండేషన్ చైర్మన్ శ్యామల ప్రదీప్, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, సీనియర్ నాయకులు పులి రాజు, డాక్టర్ పి రామకృష్ణ, బాబా ఖాదర్ అలీ, సయ్యద్ మన్నన్, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నద్దునూరి జ్యోతి, సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, జిల్లా సభ్యులు కొట్టేపాక రవి, సంజయ్, రవి, శీరీషా, మాజీ కార్పోరేటర్ స్వామి చరణ్, సీనియర్ దండ్రే రమేష్, ప్రకాష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని

# ముఖ్యమంత్రి మనకు అవసరమా ?



**మొదటి పేజీ తరువాయి....** బొమ్మల సత్యం స్ట్రీట్, రఘునాథ్ నగర్, బొడ్రాయి మీదుగా సాగి అయేషా మస్జిద్ వద్ద ముగిసింది. అనంతరం అయేషా మస్జిద్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికే శివ కుమార్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నాటక డిప్యూటీ సీఎం డికే శివ కుమార్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ తెలంగాణంలో 3 వ రోజు నేను వచ్చి కాంగ్రెస్ పార్టీకి విశేష స్పందన వస్తుంది నాకు మార్పు కనబడుతుంది, నాకు నమ్మకం ఉంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని హామీ తెలంగాణాలో కేసిఆర్ కుటుంబ పాలన సాగుతున్నది. ఫామౌజ్ లో వుండే తెలంగాణ ముఖ్యమంత్రిని అక్కడే వుంచుదాం. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు, ప్రజలు అందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించిన ఉప ముఖ్యమంత్రి డీకే.సోనియా గాంధీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తెలంగాణా రాష్ట్రము ఇస్తానని చెప్పి మాట నిలబెట్టుకుంది. తెలంగాణా ఇస్తే నేను నా పార్టీని కాంగ్రెస్ పార్టీలోకి విలీనం చేసి బంగారు తెలంగాణా కోసం పాటు పడుతామని చెప్పి కాంగ్రెస్ పార్టీకి వెన్ను పోటు పొడిచారు. తెలంగాణా రాష్ట్రము ఏర్పడిన తర్వాతా దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి తానూ ముఖ్యమంత్రీగా కూర్చొని దళితులని మోసం చేసాడు. ఏరాష్ట్రంలో నయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందో అక్కడ బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి, ప్రజల ఆకాంక్షను గుర్తించి సోనియా గాంధి ఎలాగైతే తెలంగాను ఇచ్చారో, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మనం మన అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చి సోనియా గాంధీ కి బహుమతి గా ఇవ్వాలి, ఇంటికో ఉద్యోగామిస్తానాన్న కేసిఆర్ మాట నిలబెట్టుకోలేదు. టిఎస్‌పిఎస్ లోనే 17 సార్లు పేపర్ లీక్ అయిందంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందా ? బిజేపి బీఆర్ఎస్ రెండు ఒకటే పార్లమెంట్ లో బిల్లు పెట్టినప్పుడు బిల్లు పాస్ కాడానికి బిజెపి కి సప్పోర్ట్ చేసింది కేసిఆర్ కాదా ? వీరు ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ డ్రామాలు చేస్తున్నారు గల్లి లో లొల్లి దిల్లీలో దోస్తీ చేస్తున్నారు.

స్వయానా ప్రధానమంత్రి మోడీ ఏ దేశంలోని మొదటి కరప్షన్ ముఖ్యమంత్రి అంటే కేసిఆర్ అని అన్నారు. దళితులకు 3 ఎకరాల్ భూమీ ఇస్తానని అన్నాడు ఎవరికైనా వచ్చిందా ? ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని ముఖ్యమంత్రి మనకు అవసరమా ? కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట లక్ష 20 కోట్ల 20 వేల కోట్ల రూపయలు దోచుకున్నాడు, డిసెంబర్ 3వ తేదిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం. కర్ణాటక లో అమలు చేసిన విధంగా గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపిన ఉప ముఖ్యమంత్రి. నాయిని రాజేందర్ రెడ్డిని అత్యధిక మెజారితో గెలిపించి అసెంబ్లీ కి పంపించాలన్నారు. ఈ కార్యక్రమలో డివిజన్ అద్యక్షుడు ఓరుగంటి పూర్ణ కర్ణాటక ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దినేష్ గుండురావు, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు టిపిసిసి కార్యదర్శి ఈవి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ బుద్ధా జగన్, జిల్లా అనుబంధ సంఘాల అద్యక్షులు, డివిజన్ అద్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు**



**ధర్మసాగర్, నవంబర్ 24, మనం న్యూస్ :** శుక్రవారం ధర్మసాగర్ మండల మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సింగపురం ఇందిర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.

## అభివృద్ధి పనులను చూసి నన్ను ఆశీర్వదించండి

**జోరుగా సాగుతున్న ఇంటి ఇంటికి బిఆర్ఎస్ ప్రచారం**



**రాయపర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** రాయపర్తి మండల కేంద్రంలో కారు గుర్తుకే ఓట్ వేసి గెలిపించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పులతో, మహిళాలు కోలాటలతో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి నన్ను ఆశీర్వదించండి



**రాయపర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** రాయపర్తి మండలం గన్నారం గ్రామంలో కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పులతో, మహిళాలు కోలాటలతో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్ళీ దళారీల రాజ్యమే

**-అభివృద్ధి మీ కళ్ళ ముందే**
**-ఒక్కసారి ఆశీర్వదించండి**
**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**పరకాల, నవంబర్ 24, మనం న్యూస్ :** పరకాలలో జరిగిన అభివృద్ధి మీ ముందే కళ్ళ ముందే ఉందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శనీయమైన పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించామని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు. శుక్రవారం నడికుడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇది బీఆర్ఎస్ అభివృద్ధికి, కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణలో మళ్ళీ దళారీల రాజ్యం, పైరవీకారుల రాజ్యం తప్పదని, బీఆర్ఎస్ గెలిస్తే..రైతు బంధు ఆగదు,ధరణీ పోదు, 24 గంటలు కరెంటే, తాగునీరు, సాగునీటికి కొదువ ఉండదు అందరికీ సంక్షేమ ఫలాలు అందడం ఖాయం అని అన్నారు. 50 కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలా ఉంది? పదేళ్ల కాలంలో మనం ఎట్లా ఉన్నాం? ఒక్కసారి ఆలోచించండి కాంగ్రెస్ పాలనలో తాగటానికి నీళ్లు లేవు, కరెంటు లేదు, సాగునీరు లేదు, రైతులకు అష్టకష్టాలు తప్పా మరో అంశమే లేదని, ఈ రోజు తెలంగాణాలో ఈ సమస్యలన్నీ సిఎం కేసీఆర్ కృషితో సమసి పోయాయని తెలిపారు. ఒక్కసారి ఆలోచించండి తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు సాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వర్ధన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** బీజేపీ పార్టీ నుండి బిఅర్ఎస్ లో చేరిన 100 మంది పార్టీ శ్రేణులు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్ వర్ధన్నపేట మండలం ఉప్పర పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ పార్టీ నుండి బి అర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కేసిఆర్ 2023 మానిఫెస్టో కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్నాం టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మహిళ మార్చ మండల అధ్యక్షురాలు ఇళ్ళంద రాణి, తక్కలపల్లి రవీందర్ రావు, కోమాండ్ల ముకుంద రావు, అమరగొండ దూడయ్య, వడి కుమారస్వామి, ఇళ్ళందుల రాణి, లక్ష్మణ్, బీరయ్య, నాగరాజు, రవి, రాజు, మహేందర్, దేవేందర్, బాబు, రవీందర్ రాజలింగం వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** వర్ధన్నపెట పట్టణంలోని ఒకటవ బిడివిజన్లో అరురి రమేష్ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జి ఎండి అన్వర్, అధ్యక్షులు జగిళ్ళ వీరాస్వామి, కన్వీనర్ ఆరెల్లి నాగార్జున, నాగెల్లి సురేష్, మహిళ నాయకులు దేవేంద్ర, హాఫిజా, లక్ష్మిబాయి, జయలక్ష్మి, రజిత, పార్టీ ముఖ్యులు తోట రవి, ఎండీ అక్బర్, కొండ్రా యాదగిరి, సుధాకర్, ప్రవీణ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల అరెస్ట్



**వరంగల్, నవంబర్ 24, మనం న్యూస్** వరంగల్ ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు టూ వీలర్ వాహనాల చోరీలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేసిన ఏసిపి సతీష్ బాబు, సీఐ మహేందర్, ఎస్సైలు శ్రీకాంత్, రాజన్ బాబు, పోలీస్ సిబ్బంది ఆ దొంగలను విలేకరుల సమావేశంలో ప్రవేశ పెట్టినారు.

## ఇల్లు, రేషన్, ఆసరా లేదు.. ఓటు ఉంది



**చెన్నారావుపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అనుమాండ్ల శోభ నేను నా భర్త అనుమాండ్ల వీరస్వామి ఉప్పరపల్లి గ్రామంలో గతకొన్ని సంవత్సరాలు ఇల్లు కిరాయికి తీసుకుని నివాసం ఉండేవాళ్లము. గత ఐదు సంవత్సరాల క్రితం నా భర్త వీరస్వామికి లెప్రసీ వ్యాధి రావడంతో ఇల్లు కిరాయికి ఇచ్చే వారు లేక ఊరు చివరన చెట్టు కింద ఉండే వాళ్ళం గ్రామంలోని యువకులు మమ్మల్ని చేరదీసి వివిధ పత్రికలలో వచ్చిన కథనాల ద్వారా స్పందించిన జిల్లా అధికారులు సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలోకి పంపించి ఆశ్రయాన్ని కల్పించారు. రెండు సంవత్సరాల క్రితం నా భర్త వీరస్వామి మరణించడంతో దిక్కు తోచని స్థితిలో మనోవేదనకు గురవుతూ కొన్ని రోజులు ఆశ్రమంలో గడిపాను. నా గ్రామం మీద మమకారంతో మళ్లీ గ్రామంలోకి వచ్చాను. ఇప్పుడు తెలిసిన వారి ఇళ్లల్లో చిన్న చిన్న పనులు చేస్తూ ఇక్కడే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాను. నాకు కుటుంబ సభ్యులు, బంధువులు కాని ఎవరూ లేరు.

## మార్పు కావాలంటే కాంగ్రెస్ పార్టీనే గెలిపించండి



**వర్ధన్నపేట, నవం బర్ 24, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు కొరకు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ లను గడపగడపకు తిరిగి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొండేటి బాలకృష్ణ, ఎర్ర శ్రీకాంత్, కొండేటి సామెల్, ఐత సుధాకర్, తుమ్మల యాకుబ్, చింత మురళి, బండి కుమార్, కొండేటి సుధాకర్, జన్ను బిక్షపతి, ఐత ప్రసాద్, కొండేటి భాస్కర్, కొండేటి శ్రీనివాస్ నారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను చూసి నన్ను ఆశీర్వదించండి : మంత్రి దయన్న



**రాయపర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** రాయపర్తి మండలం బురాన్ పల్లిలి గ్రామంలో కారు గుర్తుకే ఓట్ వేసి గెలిపించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పులతో, మహిళాలు కోలాటలతో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## జోరుగా బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

**-బిజేపి పార్టీ నుండి బిఆర్ఎస్‌లో చేరిన 100 మంది పార్టీ శ్రేణులు**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్**



**వర్ధన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం ఉప్పర పల్లి గ్రామానికి చెందిన పలువురు బీజేపీ పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కేసిఆర్ 2023 మానిఫెస్టో కు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్నాం. టిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అరూరి రమేష్ అన్నారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మహిళ మార్చ మండల అధ్యక్షురాలు ఇళ్ళంద రాణి, తక్కలపల్లి రవీందర్ రావు, కోమాండ్ల ముకుంద రావు, అమరగొండ దూడయ్య, వడి కుమారస్వామి, ఇళ్ళందుల రాణి, లక్ష్మణ్, బీరయ్య, నాగరాజు, రవి, రాజు, మహేందర్, దేవెందర్, బాబు, రవీందర్ రాజలింగం వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక




**హన్మకొండ, నవంబర్ 24, మనం న్యూస్ :** హనుమకొండ 7 వ డివిజన్ బ్రాహ్మణవాడ కు చెందిన మాజీ కార్పొరేటర్ కానగంటి శేఖర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# ఆపద అంటే జేబులోనుంచే డబ్బులు ఇస్తా..వేరే వారి జేబులో తీసుకోను

**-అవినీతి అక్రమాలకు పాల్పడ, నీజాయితిగా ఉంటూ అభివృద్ధి చేస్తా**

**-కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రాష్ట్రం ఆగం**

**-బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి**



**లింగాల ఘనపురం, నవంబర్ 24, మనం న్యూస్ :** ఆపద అని నాదగ్గరకు వచ్చిన వారికి నా జేబునుండే డబ్బులు ఇస్తానని మరొక్కరి జేబులో నుండి తీసుకోని ఇవ్వను, నీతి- నీజాతిగా ఉంటూ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు, మండలంలోని కళ్ళేం, సిరిపురం, జీడికల్, గుమ్మడివెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం, గ్రామాలలో అభ్యర్థి కడియం శ్రీహరి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై సంవత్సరాల రాజకీయ పాలనలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని అన్నారు. కాంగ్రెస్ కు ఓటువేస్తే రాష్ట్రం ఆగమవుతుంది, ఆరునేలలకు ఒక్కరు ముఖ్యమంత్రి అవుతారని కాంగ్రెస్ పాలించే కర్ణాటక రాష్ట్రంలో వ్యవసాయం కు ముదుగంటలే కరెంట్ ఇస్తున్నారని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇస్తున్నాడని, ఎక్కడ చూసిన పంట పోలలే అని, వరి ధాన్యం దిగుబడిలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రాంలో లేవని అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని, ఇప్పుడు ఆత్మహత్యలే లేవు రైతు పండించిన పంటకు బిఆర్ఎస్ ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తూ ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుంది అన్నారు. ఆదరించి గెలిపిస్తే మీ సేవా చేసుకుంటా అని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్, మండల అధ్యక్షులు బస్వాగాని శ్రీనివాస్, గ్రామాల సర్పంచ్ లు మర్రి లక్ష్మి భాస్కర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కాటం విజయ కుమార్, ఎంపిటిసిలు మార్పు కృష్ణవేణి శ్రీనివాస్ రెడ్డి, కేమిడి బిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షులు కళ్ళేం గ్రామం కన్నయ్య, సిరిపురం బాల మల్లేష్, జీడికల్ లక్ష్మారెడ్డి, గుమ్మడివెల్లి సత్యనారాయణ, బండ్లగూడెం మధుసూదన్ రెడ్డి, లింగాల ఘనపూర్ కేమిడి యాదగిరి, నాయకులు చేవెల్లి సంపత్, నీలం వెంకన్న, పిఎసియిస్ చైర్మెన్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిక వివిధ పార్టీలకు చేందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి అభ్యర్థి కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి ఆహ్వానిచ్చారు.

# ముస్లిం మైనారిటీలను గుర్తించింది కేసీఆర్ ప్రభుత్వమే



**బచ్చన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** ముస్లిం మైనారిటీలను గుర్తించింది కేసీఆర్ ప్రభుత్వమే అని జనగామ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీద్ లోని పవిత్ర నమాజ్ సమయంలో జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపుకు ఓట్లు అర్జించేందుకు కార్యకర్తలతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట లోని కబరస్తాన్ చుట్టు కాంపౌండ్ వాల్ తో పాటు బోరమోటారు ను టీఆరెఎస్ ప్రభుత్వమే అందించిందన్నారు. అన్నివర్గాల మాదిరే సంక్షేమ్ పథకాలు, రిజర్వేషన్ కోసం కొట్లాడేది కేసీఆర్ అనే అన్నారు. అనంతరం మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ మసీద్ ముందు స్థలంలో శెట్టర్లు కట్టించి కామర్షియల్ గా ఆదాయర్జనకు సహకరించాలని కోరగా పల్లా గెలిచిన ఆరు నెలలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ముస్లింల టీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి పల్లాను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేసీఆర్ ను హాట్రిక్ సిఎం గ చూడాల్సిందేనన్నారు. కార్యక్రమంలో మండల పార్టి అధ్యక్షులు చెంద్రారెడ్డి, వైస్ ఎంపిపి అనిల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు నరేందర్, కో అప్షన్ షబ్బీర్, వడ్డేపల్లి మల్లారెడ్డి, కృష్ణంరాజు, ఈదులకంటి ప్రతాప రెడ్డి, సిద్దిరామి రెడ్డి, దూడల కనకయ్య, ముషిని రాజు, కోనేటి స్వామి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, జిల్లా సందీప్, జావీద్, బొడిగం గోవర్ధన్ రెడ్డి బందారం వినయ్, మచ్చ సతీష్, చందు, కక్కెర్ల విజయ్, కర్ణాకర్ రెడ్డి, కక్కెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జన పోరాట సమితి అభ్యర్థి భరత్‌ని గెలిపించండి



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 24, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని జన పోరాట సమితి అభ్యర్థిగా నేను మీ ముందుకు ఓట్లు అడగడానికి వస్తున్నానని నిరుపేదల అభ్యర్థిగా ఈ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారని తప్పకుండా మీ ఓటు నాకు వేసి ఘన విజయంతో సాధించాలని జన పోరాటసమితి భరత్ అన్నారు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రాయి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాల పాటు ఏదైనా కేసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు దళితులకు బీసీ వర్గాలకు వర్గబెట్టింది ఏమీలేదని కుటుంబంలో పదవులు సంపాదించుకొని కోట్లాది రూపాలు సంపాదించుకున్నారే తప్ప ఈ రాష్ట్రానికి వరగపెట్టింది ఏమీ లేదు అంటూ అన్న తీవ్రంగా విమర్శించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఇద్దరు ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన రాజయ్య కడియం శ్రీహరి కేసీఆర్ తొత్తుగా మారాలి తప్ప నియోజకవర్గ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదంటూ అన్నారు ఎంతో మంది నిరుద్యోగులు ఈరోజు ఉద్యోగాలు లేక వలసలు వెళు తున్నారని ఈరోజు మనము నీ యొక్క వర్గ పరిస్థితి చూస్తే కడియం శ్రీహరికి వ్యతిరేకంగా ఎంతో మంది ఓటు వేయడానికి ఉన్నారంటూ తీవ్రంగా ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఓరగబెట్టిందేమీ లేదంటూ మధ్యలో కాంగ్రెస్ ప్రభుత్వం మేము ఏడుస్తున్నామంటే చెప్పడంలో కూడా నీతిమాలిన మాటలేనట్టు మూడు పార్టీలకు చెందిన నాయకులను ప్రజాప్రతినిధులను తీవ్రంగా విమర్శించారు. ఈ రాష్ట్రంలో కొత్తగా యువతకు రాజ్యాధికారం రావాలని అప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని ఆనాడు తెలంగాణ ఉద్యమం కోసం ఎంతో మంది బలిదానాలు అయితే కనీసం వారి కుటుంబాలకు ఏ ఒక్క పదవి కూడా ఇవ్వలేదు అంటూ వారికి వివరంగా విమర్శలు చేశారు. ఈ సమావేశంలో దేవినేని సాంబరాజు తోపాటు నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు

# గ్రీన్ వుడ్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**-రైతులు దత్తాత్రేయ కాలనీవాసుల డిమాండ్.**
**-రైతుల పంట పంట పొలాల్లోకి మురుగునీరు**
**-మురుగు నీటితో కాలనీవాసులకు వ్యాధులు**
**-మురుగు నీటితో కలుషితమవుతున్న ఎస్సారెస్పీ 24 డిబిఎం కాల్వ**
**-పట్టించుకోని అధికారులు**





**హసన్‌పర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట వద్ద గల గ్రీన్ వుడ్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలని రైతులు, దత్తాత్రేయ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. గ్రీన్ వుడ్ పాఠశాలలో దాదాపు 2200 మంది విద్యార్థులు చదువుతుండగా ఒక్కో విద్యార్థి దగ్గర లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ సరైన వసతులు కల్పించాల్సిన పాఠశాల యజమాన్యం అలాంటి చర్యలు తీసుకోకుండా ఆ పాఠశాల నుండి మురుగునీరు వెళ్లడానికి రైతుల పంట పొలాల్లోకి, కుంటలోకి, ఎస్సారెస్పీ 24 డిబిఎం కాలువలోకి వదులుతూ నీటిని కలుషితం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగునీరు వలన రైతులు, దత్తాత్రేయ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ మురుగునీరు ద్వారా వచ్చే దుర్వాసన చుట్టుపక్కల కిలోమీటర్ల మేర వ్యాపించి దోమల ద్వారా కాలనీవాసులకు డెంగ్యూ వ్యాధి సోకి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎస్సారెస్పీ అధికారులకు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు పాలుమార్లు తెలిపినప్పటికీ ఈ పాఠశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఈ పాఠశాల అధికార పార్టీ నాయకునికి సంబంధించినది కాబట్టి చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నట్లు రైతులు, దత్తాత్రేయ కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## భీమదేవరపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బొమ్మ శ్రీరామ్



**భీమదేవరపల్లి, నవంబర్ 24, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలం లోని కొత్తపల్లి రంగయ్యపల్లి వంగర ముత్తారం ఎర్రవల్లి గ్రామాలలో బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు బొమ్మ శ్రీరామ్ మాట్లాడుతూ బీసీ బిడ్డనైన నన్ను అవకాశం ఇవ్వాలని 55 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, 9 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూశారని వారు అభివృద్ధి చేసింది ఏమీ లేదు ఈ నియోజకవర్గంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్రంలో జరిగిన అన్ని కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని కెసిఆర్ తన ప్రభుత్వమే మొత్తం చేసినట్లుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు ఇద్దరు నాయకులు వలస నాయకులేనని ఎవరు కూడా ఈ నియోజకవర్గానికి చెందినవారు కారు అని ఈ నియోజకవర్గ బిడ్డ గా నన్ను ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి జిల్లా కార్యదర్శి శ్రీ రామోజీ శ్రీనివాస్ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు పృధ్వీరాజ్ గౌడ్ దొంగల వేణు గూడెల్లి సదానందం పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిరపై భారాస అభ్యర్థి కడియం శ్రీహరి ఫిర్యాదు





**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 23, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డిఓ ఎన్నికల అధికారికి స్టేషన్ఘన్పూర్ సీఐ కి. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నా ఇందిరపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేను నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీలో ఉన్నాను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇందిర నాపై లేనిపోని ఆరోపణలు చేయడం నేను ఈ నియోజకవర్గంలో 400 మందిని ఎన్‌కౌంటర్లు చేశానని వంద మంది దళితులను చంపానని అదేవిధంగా ఉన్నటువంటి నేను అనర్హునుగా ఒక దళితుడను కానని ప్రతి సభలోను సమావేశాల్లోనూ ఆమె ఇష్టమొచ్చిన రీతిలో నాపై దృష్టిగా మాట్లాడుతున్నదని దీనిని వెంటనే ఎన్నికల కమిషన్ పర్యవేక్షించి ఆమె పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయాలని కోరారు. ఈ నియోజకవర్గంలో నేను తొమ్మిది సంవత్సరాలు ఏకైక మంత్రిగా పనిచేశానని గతంలో ఉపముఖ్యమంత్రిగా, ప్రస్తుతం ఎమ్మెల్సీగా పనిచేస్తున్నాను అయితే దళితుడు కాడని నేను ఎన్కౌంటర్లు చేశానని లేనిపోని ఆరాపనులు చేస్తున్నారని అట్టి ఆరోపణలు నా దగ్గర ఉన్నాయని అందుకోసమే ఎన్నికల రాష్ట్ర అధికారికి పంపించాలని కోరినట్లు తెలిపారు. శ్రీహరి తోపాటు భారత రాష్ట్ర సమితి నాయకులు బెలుద వెంకన్న నరేందర్ రెడ్డి రాజేష్ నాయక్ స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గట్టు రమేష్ మాజీ ఎంపిటిసి గట్టు రమేష్. మాజీ మాజీ ఎంపీటీసీ ఫాతి కుమార్ గట్టు మనోహర్ రెడ్డి జడ్పీటిసి స్వామి నాయక్ లతోపాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను చూసి నన్ను ఆశీర్వదించండి : మంత్రి దయన్న



**రాయపర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో కారు గుర్తుకే ఓట్ వేసి గెలిపించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డప్పు చప్పులతో, మహిళాలు కోలాటలతో, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపితోనే సుస్థిర పాలన : దశమంత రెడ్డి



**బచ్చన్నపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** బిజెపి పాలనలోనే సుస్థిర పాలన సాగుతుందని జనగామ బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి అన్నారు. శుక్రవారం బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి, చిన్నరామాంచెర్ల, గంగాపూర్, నాగిరెడ్డి పల్లి, పడమటి కేశ్వపూర్, నారాయణ పురం, పోచన్నపేట గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ప్రచారంలో బాగంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ పాలన ప్రపంచ స్థాయిలో గుర్తుండిపోయిందన్నారు. ఎలాంటి అవీనీతి లేనే పాలన మోడీది అన్నారు. ఒక సిద్ధాంత పరమైన క్రమశిక్షణ కలిగిన పార్టి బిజెపి అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనను అంతమొందించాలంటే బిజెపి ప్రభుత్వం రావాలన్నారు. గత 55ఏళ్ళ పాలనలో అసమర్ధ పాలన సాగింకగించిన కాంగ్రెస్ కళ్ళబొల్లి



పథకాలతో మభ్యపెడుతుందన్నారు. సుస్థిర పాలన కావాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలన్నారు. మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు ఓటేసి నన్ను అసెంబ్లీకి పంపాలని కోరారు. ప్రచారంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, మండల పార్టీ అధ్యక్షులు సద్ధి సోమిరెడ్డి, బంగారు మహేష్, గణేష్, గద్ద రాజు, బేజాడి సిద్దులు, పోతుల వెంకట్, దొంతుల చెంద్రమౌళి, పెండెం నగేష్, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పైస రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో

# ఆరు గ్యారెంటీ స్కీమ్‌లు అమలు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి...** తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణ లో యువశక్తి, నారిశక్తి చూస్తే గర్వంగా ఉందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ప్రతినెల రూ. 2500, రూ 500 కే గ్యాస్ అందిస్తామన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి సంవత్సరం రైతుబంధు రూ. 15 వేలు, కౌలు రైతులకు రూ. 12 వేలు అందిస్తామన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేదలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం కోసం రూ.10 లక్షలు అందిస్తామన్నారు. యువ వికాసం పథకం ద్వారా ఉన్నత చదువులకు రూ.5 లక్షలు అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం కేసీఆర్ అభివృద్ధి చెందుతున్నాడన్నారు. కెసిఆర్ ప్రజాధనంతో ఫామ్ హౌస్ లు కట్టుకొని జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు కుంభకోణం జరిగాయని విమర్శించారు. ఈ రెండు ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. తెలంగాణలో బిఆర్ఎస్ కాంగ్రెస్ కే పోటీ ఉంటుందన్నారు. బిజెపి, ఎంఐఎం పార్టీలు బిఆర్ఎస్ కు మద్దతు పలుకుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సునామిని ఎవరు ఆపలేరు అన్నారు. పాలకుర్తిలో సేవకురాలు అయిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు మంచి పేరు ఉందని అన్నారు. పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన

# మేరు సంఘం నాయకులు




**పాలకుర్తి, నవంబర్ 24, మనం న్యూస్ +** మండలం లోని మేరు సంఘం అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తొర్రూరు గ్రామ మేరు సంఘం నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారు సోమ సతీష్, గట్ల శ్రీను, శీలం కోటి, మేడిగ వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, రామగిరి నర్సింహారావు, బొమ్మిదేని రవి, మాడిశెట్టి లక్ష్మినారాయణ, నీలం రామదాసు, సోమ యాకాంతం, ఉదయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేయండి

### కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్




**కాజీపేట, నవంబర్ 24, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేయండని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఓటర్లను అభ్యర్థించారు.కాజీపేట మండలం మడికొండలో వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రజా దీవెన యాత్రలో కార్నర్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్,డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే అనేక రంగాల్లో అభివృద్ధి చేస్తామని,ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని, కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజుని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను వారు కోరారు ....

## తెలంగాణ రాష్ట్రాన్ని

# కెసిఆర్ అభివృద్ధి చేయలేదు

### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ జిల్లా ( నవంబర్ 24) :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం ల్ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున ప్రచారం అనంతరం రామకృష్ణ మాట్లాడుతా కెసిఆర్ ఆయన కుటుంబాన్ని అభివృద్ధి చేసుకొని రాష్ట్రాన్ని అదోగతి పాలు చేసాడని రామకృష్ణ అన్నారు. రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. నాయిని లాంటి మంచి నాయకుని కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. నాయిని ని భారీ మెజారిటీ తో గెలిపించండి అన్నారు. అలాగే రాష్ట్రము మొత్తం లో కాంగ్రెస్ అభ్యర్థులని భారీ మెజారిటీ తో గెలిపించి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పారాచాలని అన్నారు. కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి సక్షేమం అన్నారు. ఈ కార్యక్రమం లో సుధాకర్ జాషువా జేకే విజయ్ మేరీ లలిత తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రావు గెలుపునకు

## దివ్యాంగుల ట్రై వాహనాలతో ప్రచారం



**పాలకుర్తి, నవంబర్ 24, మనం న్యూస్ :** బిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కు శుక్రవారం దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మల్లంపల్లి, వావిలాల, నారబోయిన గూడెం గ్రామాల్లో జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి తెలుపుతూ దయాకర్ రావుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో దయన్న దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మంద ఎల్లయ్య, జిల్లా నాయకుడు మండల అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామీ, ఉపాధ్యక్షుడు గుమ్మడిరాజు మధు, నాయకులు జిలుకర శ్రీనివాస్, చిట్యాల సంధ్య, శివరాత్రి వెంకటేష్, స్వర్ణ, గాదరి శోభ, వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ రోడ్ షోలో పాల్గొన్న

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి



**స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 24, మనం న్యూస్ :** స్టేషన్గన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగాపురం ఇందిర ఏర్పాటుచేసిన రోడ్ షోలో ముఖ్యఅతిథిగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, అధికారంలోకి రాగానే అనేక రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని, అలాగే సింగపురం ఇందిర ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది....

## ఆరు లక్షల విలువ గల గంజాయి పట్టివేత



**రఘునాథపల్లి, నవంబర్ 24, మనం న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక పోలీసులు 25.50 కిలోల గంజాయిని పట్టుకున్నట్టు. రఘునాథపల్లి రూరల్ సీఐ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి , ఎస్సై చాగర్ల రఘుపతి తెలిపిన పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఝార?ండ్ రాష్ట్రానికి చెందిన మనోజ్ సాహు అనే వ్యక్తి విశాఖపట్నం నుండి మహారాష్ట్ర ప్రాంతంలోని కళ్యాణ్ కు గంజాయిని అక్రమంగా తరలించడానికి భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ ట్రైన్లో సికింద్రాబాద్ కు గంజాయి సూట్ కేసుల్లో అక్రమంగా తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు రఘునాథపల్లి రైల్వే స్టేషన్ వద్ద పట్టుకోవడం జరిగింది. సూట్ కేసును పోలీసులు తెరిచి చూడగా అందులో 25.50కిలోల గంజాయి ప్యాకెట్ లు ఉన్నట్టు గుర్తించారు.పట్టుకున్న గంజాయి రూ.6. 37లక్షలు ఉంటుందని తెలిపారు. అనంతరం స్పెషల్ స్క్వాడ్, రఘునాథపల్లి ఎంపీడీవో హాషీమ్ కు సమాచారం అందించిన పోలీసులు ఇతర సిబ్బంది నేతృత్వంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.దీనిపై కేసు నమోదు చేసుకుని నిందితుడిని రిమాండ్ కు తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన

## ధరావత్ తండ నాయకులు




**పాలకుర్తి/ దేవర్పుల, నవంబర్ 24, మనం న్యూస్ :** దేవరుప్పుల మండలంలోని ధరావత్ తండా నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి శుక్రవారం ఏల సుందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరినారు వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గేమా నాయక్ గుగులోతు సునీత ఆంజనేయులు నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవా నాయక్ నాయకులు నల్ల యాదగిరి బీకోజి లలిత బీమేష్ సైదులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.